ప్రభాత తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
01-01-2025
బుధవారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 111 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి

Happy New Year



# 800 కోట్లకు చేరిన ప్రపంచ జనాభా

...మిగతాది 2లో

కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టేశాం.. ఎన్నో సమస్యలు, సవాళ్లతో 2025కి వెల్ కమ్ చెప్పబోతున్నాం. ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సవాళ్లలో జనాభా ఒకటి. ప్రపంచ జనాభా నానాటికి పెరిగిపోతోంది. జనాభా పెరుగుదలపై ప్రపంచ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.. నియంత్రణ చర్యలు చేపట్టాయి.. అధిక జనాభా నియంత్రణకు ఐక్యరాజ్యసమితి లాంటి అంతర్జాతీయ సంస్థ కూడా దిద్దుబాటు చర్యలు సూచిస్తోంది. ప్రపంప జనాభా పెరుగుదలపై అమెరికా ఆందోళన వ్యక్తం చేసింది. 2024లో ప్రపంచ జనాభా 7.10 కోట్లు పెరిగిందని కొత్త యేడాదిలో 800 కోట్ల మార్క్ దాటుందని US సెన్సస్ బ్యూరో అంచనా రిపోర్టును సోమవారం విడుదల చేసింది. 2025 జనవరిలో ప్రతి సెకండ్ కు 4.2 జననాలు, 2.0 మరణాలు ఉంటాయని అంచనా వేసింది.



# బడ్జెట్ కసరత్తు షురూ..

జయభేరి, న్యూఢిల్లీ, డిసెంబర్ 31:

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పరిశ్రమ ప్రతినిధులతో ఐదవ ప్రీబడ్జెట్ సంప్రదింపులకు అధ్యక్షత వహించారు. రాబోయే కేంద్ర బడ్జెట్ 202526 సన్నాహాల్లో భాగంగా ఈ సమావేశం జరిగింది. ఈ సంప్రదింపులు రాబోయే బడ్జెట్ లో కీలకమైన ఆర్థిక ప్రాధాన్యతలు, రంగాల సవాళ్లను పరిష్కరిస్తున్నట్లు నిర్ధారించడానికి పరిశ్రమ ప్రముఖుల నుంచి అంతర్దృష్టులు, సూచనలను సేకరించడంపై దృష్టి సారించిందట.ఆర్థిక మంత్రిత్వ శాఖ సోషల్ మీడియా పోస్ట్ లో "న్యూఢిల్లీలో రాబోయే కేంద్ర బడ్జెట్ 202526కి సంబంధించి పరిశ్రమ ప్రతినిధులతో ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల కేంద్ర మంత్రి @nsitharaman అధ్యక్షతన ఐదవ ప్రీబడ్జెట్ సంప్రదింపులు" అని పేర్కొంది.

...మిగతాది 2లో



# మరో వివాదంలో మంచు మనోజ్

జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 31:

మంచు ఫ్యామిలీ మరోసారి తెరపైకి వచ్చింది. ఇటీవలి కాలంలో వీరి ఫ్యామిలీ వివాదాలు రచ్చకెక్కి.. రాష్ట్రవ్యాప్తంగా దుమారం రేపారు. ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకోవడం వరకూ వెళ్లిన వీళ్ల గొడవకు సంబంధించిన అనేక వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో హల్ చల్ చేశాయి. మరోపక్క ఓ జర్నలిస్ట్ పై మోహన్ బాబు దాడి చేయడంతో.. ఆయనపపై కేసు నమోదు చేశారు. ఆ మధ్యలో విదేశాలకు వెళ్లొచ్చిన ఆయన తిరుపతిలో ఉన్నానని

...మిగతాది 2లో

# తెలుగు రాష్ట్రాల్లో గ్లాసులు గల.. గల...



జయభేరి, హైదరాబాద్, విజయవాడ, డిసెంబర్ 31

కొత్త ఏడాది వచ్చింది...అందులోనూ డిసెంబర్ 31 రానే వచ్చింది. ఇంకేముంది ఆ వ్యాపారం జోరుగా సాగుతోంది. ఇప్పటికే సరుకు చేరాల్సిన చోటుకి చేరాల్సిన సమయం ఆసన్నమైంది. అందుకేనేమో ఏ షాపు వద్ద చూసినా క్యూ కనిపిస్తోంది. ఇంత చెప్పాక షాపుల గురించి ప్రత్యేకంగా చెప్పాలా అదేనండీ వైన్స్ షాపులు. కొత్త ఏడాదికి ఓ వైపు ఏర్పాట్లు, మరోవైపు సంబరాలకు సన్నాహాలు సాగుతున్నాయిన్యూ ఇయర్ వచ్చిందటే చాలు.. గ్లాసుల గలగల ఉండాల్సిందే. మద్యం ప్రియుల జోష్ మామూలుగా ఉండదు. అందుకే నిన్నటి నుండి మద్యం కొనుగోళ్లు జోరుగా సాగుతున్నాయి. ఏ వైన్స్ షాప్ చూసినా నిండు కళను సంతరించుకుంది. డిసెంబర్ 31 రాత్రి చేసే హంగామా కాసింత చుక్క పడాల్సిందే అంటున్నారు మద్యం ప్రియులు. వైన్స్ షాపుల వద్దకే కాకుండా, రిటైల్ కొనుగోళ్లు కూడా జోరుగా సాగుతున్నాయి. ఏపీ, తెలంగాణలో మద్యం కొనుగోళ్లు ఊపందుకోగా, వ్యాపారస్తులలో కూడా జోష్ పెరిగిందట. ఎక్సైజ్ శాఖ కూడా ముందుగానే, మద్యం స్టాక్ ను కూడా షాపులకు తరలించడంతో మద్యానికి కొరత లేదని చెప్పవచ్చు.

...మిగతాది 2లో



2లో

# విద్యా విధానంలో టెక్నాలజీ ద్వార విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం

## డిజిటల్ స్టూడెంట్ సంస్థ

విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పు కావాలి... డిజిటల్ స్టూడెంట్ చైర్మన్ సోమశేఖర్ తో ముఖాముఖి...

ఎక్కడో మారుమూల గ్రామంలో జన్మించి,ఉన్నత స్థాయి చదువులు చదువుకొని దేశం గర్వించే స్థాయికి ఎదిగిన మహానుభావులను కన్న మన భారత దేశంలో అలాంటివారిని ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఏమివ్వాలి అని ఆలోచించి, ఆచరణాత్మకంగా ముందుకు సాగుతున్నారు. అలాంటి కోవలోనే సాగుతూ సమాజానికి దేశం గర్వించే స్థాయిలో సేవ చేయాలని ముఖ్యంగా ప్రధాన పాత్ర పోషించే.. విద్యను గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పిల్లలందరికీ అందివ్వాలని సంకల్పాన్ని చేబూ నారు... అలాంటి నాణ్యమైన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించే బాధ్యతను తన భుజస్కంధాలపై వేసుకొని నేడు "డిజిటల్ స్టూడెంట్ "అనే ప్రైవేట్ విద్యా వ్యవస్థను ఏర్పాటు చేసుకొని, శాటిలైట్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పేద నిరుపేద విద్యార్థులకు, కార్పొరేట్ స్థాయి విద్యను అందించే ఒక గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందిస్తూ ముందుకు సాగుతున్నారు DR. సోమశేఖర్... ఈరోజు నూతన సంవత్సరం సందర్భంగా బెస్ట్ విషెస్ చెబుతూ వారిని అడిగి మరిన్ని విషయాలు తెలుసుకుందాం....



# అమల్లోకి మధ్యాహ్న భోజన పథకం

జయభేరి, విజయవాడ, డిసెంబర్ 31:

ఏపీలో కొత్త సంవత్సరం కానుకగా ప్రభుత్వం ఓ పథకాన్ని జనవరి ఒకటో తేదీన అమలు చేయబోతోంది. ఈ పథకం మొదలైతే ఎందరో విద్యార్థులకు మేలు చేకూరుతుందని చెప్పవచ్చు. ఇప్పటికే

...మిగతాది 2లో



ఉదయం 11.30కి ఉండవల్లిలోని నివాసం నుంచి బయలుదేరిన చంద్రబాబు 12 గంటలకు యల్లమందకు చేరుకున్నారు. మండలంలోని యల్లమంద గ్రామంలో లబ్దిదారు శారమ్మ ఇంటికి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రూ.4 వేల పింఛన్ లబ్ధిదారుకు స్వయంగా సీఎం చంద్రబాబు అందజేశారు. బాగా చదువుకోవాలని శారమ్మ పిల్లలకు చంద్రబాబు సూచించారు. చురుకుగా ఉన్నావని, బాగా చదివితే మంచి స్థాయికి వస్తాయని ఆశీర్వదించారు. ఏపీలో జనవరి నెల పింఛన్ల పంపిణీ మొదలైంది.

# జనవరి నెల ఫించన్ల పంపిణీ

జయభేరి, గుంటూరు, డిసెంబర్ 31:

కూటమి ప్రభుత్వం ఒకరోజు ముందుగానే లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇస్తోంది. ఇందులో భాగంగా ఏపీ సీఎం చంద్రబాబు మంగళవారం నాడు పల్నాడు జిల్లా నరసరావుపేటలో పర్యటిస్తున్నారు. ఉదయం 11.30కి ఉండవల్లిలోని నివాసం నుంచి బయలుదేరిన

...మిగతాది 2లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## 800 కోట్లకు చేరిన ప్రపంచ జనాభా

ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక జనాభా ఉన్న దేశాల్లో భారత్ మొదటి స్థానంలో ఉంది. మరోవైపు 2024లో అమెరికా జనాభా 2.6 మిలియన్లకు పెరిగిందని రిపోర్టులు చెబుతున్నాయి. సెన్సెస్ బ్యూరో అంచనా ప్రకారం..కొత్తసంవత్సరంలో 34కోట్లకు (340మిలియన్లకు) చేరుతుందట. ప్రతి 9 సెకండ్లకు ఒక జననం, 9.4 సెకన్లకు ఒక మరణం సంభవిస్తాయని అంచనా వేసింది. అంతర్జాతీయ వలసలతో ప్రతి 23.2 సెకన్లకు US జనాభాలో ఒక వ్యక్తిని చేరుతాడని అంచనా వేయబడింది. జననాలు, మరణాలు , నికర అంతర్జాతీయ వలసల కలయిక వలన US జనాభా ప్రతి 21.2 సెకన్లకు ఒక వ్యక్తికి పెరుగుతుందని సెన్సస్ బ్యూరో తెలిపింది.ఇప్పటివరకు 2020లలో US జనాభా దాదాపు 9.7 మిలియన్ల మంది పెరిగింది. ఇది 2.9 శాతం వృద్ధి రేటు. 2010లలో US 7.4 శాతం వృద్ధి చెందింది. ఇది 1930ల తర్వాత అతి తక్కువ రేటు. అయితే ప్రపచం జనాభా ఏడాదితో దాదాపు 7 కోట్లు పెరిగినప్పటికీ 2023తో పోలిస్తే..0.9 శాతం తగ్గిందట. 2025లో ప్రపంచ జనాభా 800 కోట్ల మార్క్ ను దాటిందని నివేదికలు చెబుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా సంతానోత్పత్తి రేటు తగ్గుతున్నప్పటికీ జనాభా పెరుగుదల కొనసాగుతోంది.భవిష్యత్తులో ప్రపంచ జనాభా 10.3 బిలియన్లకు చేరుకుంటుందని అంచనా. 2024లో భారతదేశంలో జనాభా పెరుగుదల గత కొన్ని దశాబ్దాలతో పోలిస్తే స్వల్పంగా తగ్గినప్పటికీ అత్యధిక జనాభా కలిగిన దేశాల జాబితాలో భారతదేశం అగ్రస్థానంలో కొనసాగుతోంది. జనాభా పెరుగుదల ఆహారం, నీరు, ఇంధనం వంటి వనరుల కొరత, ఉపాధి అవకాశాలు తగ్గడం, పేదరికం పెరిగే ప్రమాదం, పర్యావరణ కాలుష్యం వంటి సమస్యలతో పాటు గృహనిర్మాణం, రవాణా వంటి సామాజిక సమస్యలు తీవ్రతరం అయ్యే ప్రమాదంపై ఆందోళన, పరిష్కార మార్గాల అవసరాన్ని నొక్కి చెపుతున్నాయి.

## బడ్జెట్ కసరత్తు షురూ..

మంత్రిత్వ శాఖ ప్రకారం, ఆర్థిక కార్యదర్శితో సహా సీనియర్ అధికారులు, పెట్టుబడి, పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ విభాగం , ఆర్థిక వ్యవహారాల శాఖ, పరిశ్రమ, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం కార్యదర్శులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. చర్చలకు మార్గనిర్దేశం చేసేందుకు ఆర్థిక అంతర్ద ష్టులను అందిస్తూ భారత ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు కూడా పాల్గొన్నారు. ఆర్థిక వృద్ధిని పెంపొందించే, పరిశ్రమలకు మద్దతు ఇచ్చే విభిన్న వాటాదారుల అవసరాలను తీర్చే బడ్జెట్‌ను రూపొందించడంలో ఈ సంప్రదింపులు కీలకమైనవిగా భావిస్తున్నారు.అంతకుముందు సీతారామన్ 202526కేంద్ర బడ్జెట్‌కు సన్నాహకంగా ఎగుమతి, వాణిజ్యం, పరిశ్రమల రంగాల వాటాదారులు, నిపుణులతో గురువారం నాల్గవ ప్రీబడ్జెట్ సంప్రదింపుల సమావేశానికి అధ్యక్షత వహించారు. సీతారామన్ ఇప్పటివరకు MSMEలు, రైతుల సంఘాలు, ఆర్థికవేత్తలతో సహా వివిధ వాటాదారులతో వరుస సమావేశాలను నిర్వహించారు. ఆర్థిక మంత్రిత్వ శాఖ నిపుణులు, పరిశ్రమల ప్రముఖులు, ఆర్థికవేత్తలు, రాష్ట్ర అధికారులతో ఏటా అనేక ప్రీబడ్జెట్ సంప్రదింపుల సమావేశాలను నిర్వహిస్తుంది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి వార్షిక బడ్జెట్‌ను సిద్ధం చేసేందుకు అధికారికంగా కసరత్తు ఇప్పటికే ప్రారంభమైంది. కన్వెన్షన్ ప్రకారం, 202526 బడ్జెట్ ఫిబ్రవరి 1, 2025న ప్రవేశపెడతారు. 202526 బడ్జెట్ నిర్మలా సీతారామన్ ఎనిమిదవ బడ్జెట్ అవుతుంది. మోడీ 3.0 పదవీకాలానికి సంబంధించి కీలక ప్రకటనలు, ప్రభుత్వ ఆర్థిక మార్గదర్శకత్వంపై అందరి దృష్టి ఉంటుంది.ఇక ఆదాయపు పన్నులో ఉపశమనం కోసం దేశంలోని వేతన తరగతి నుంచి ప్రతి సంవత్సరం డిమాండ్ ఉంటున్న విషయం తెలిసిందే. గత ఏడాది కూడా ప్రజలు పన్ను శ్లాబులను మార్చాలని ఆర్థిక మంత్రిని కోరారు కూడా. అయితే ఈసారి పన్ను నిబంధనలకు సంబంధించి ప్రభుత్వం నుంచి కీలక ప్రకటన వెలువడనుంది. ఇక మధ్యతరగతి ప్రజలకు పన్ను మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వం పరిశీలిస్తోందని సమాచారం. వార్షికాదాయం రూ.15 లక్షల వరకు ఉన్న వారికి ఈ ఉపశమనం కల్పించే అవకాశం ఉందట.

## తెలుగు రాష్ట్రాల్లో గ్లాసులు గల.. గల..

తెలంగాణలో బెవరేజ్ శాఖ నుంచి భారీగా కొనుగోళ్లు సాగుతుండగా, నిన్న ఒక్కరోజే రిటైల్ గా షాపు యజమానులు కొనుగోళ్లు చేశారు. నిన్న ఒక్కరోజే మద్యం కొనుగోళ్లతో రూ. 402 కోట్ల 62 లక్షల ఆదాయం వచ్చినట్లు అధికారుల అంచనా. అందులో 3లక్షల 82 వేల 265 కేసుల లిక్కర్, 3లక్షల 96 వేల 114 కేసుల బీర్ల కొనుగోళ్లు సాగాయట.డిసెంబర్ 1 నుండి 30 వరకు అబ్కారీ శాఖకు భారీగా 3523కోట్ల 16 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆబ్కారీ అధికారులు తెలిపారు. ఇక ఏపీలో అయితే సరుకు రావడం ఖాళీ కావడం ఇదేతంతు సాగుతుందట. అసలే బ్రాండ్ మద్యం సీసాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురాగా, మద్యం ప్రియుల జోష్ అంతా ఇంతా కాదట. రూ. 99 లకే క్వార్టర్ బాటిల్స్ విక్రయాలను తలదన్నేలా, బీర్ల కొనుగోళ్లు ఊపందుకున్నాయట. డిసెంబర్ 31 రాత్రికి కోట్లల్లో మద్యం వ్యాపారం జరిగే అవకాశాలు ఉన్నాయని వ్యాపారస్తులు తెలుపుతున్నారు.

## జనవరి నెల ఫించన్ల పంపిణీ

చంద్రబాబు 12 గంటలకు యల్లమందకు చేరుకున్నారు. మండలంలోని యల్లమంద గ్రామంలో లబ్దిదారు శారమ్మ ఇంటికి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రూ.4వేల పింఛన్ లబ్ధిదారుకు స్వయంగా సీఎం చంద్రబాబు అందజేశారు. బాగా చదువుకోవాలని శారమ్మ పిల్లలకు చంద్రబాబు సూచించారు. అనంతరం మరో పింఛన్ లబ్ధిదారుడు ఏడుకొండలు ఇంట్లో సీఎం చంద్రబాబు టీ పెట్టారు. తనకు టీ షాప్ పెట్టుకునేందుకు రూ.5 లక్షల లోన్ ఇవ్వాలని ఏడుకొండలు కోరారు. స్పందించిన సీఎం చంద్రబాబు బీసీ కార్పొరేషన్ ద్వారా రూ.5 లక్షలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అనంతరం హెలిప్యాడ్ ప్రాంతంలో సీఎం లంచ్ చేసి అనంతరం, జిల్లా అధికారులతో చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. జిల్లా అధికారులు, పార్టీ నేతలతో సమావేశం అనంతరం సీఎం చంద్రబాబు కోటప్పకొండకు చేరుకుంటారు. అక్కడ త్రికోటేశ్వరస్వామిని దర్శించుకుని, ఆలయంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారు. దర్శనం అనంతరం కోటప్పకొండ నుంచి యల్లమందలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. దాదాపు 3 నుంచి 4 గంటల మధ్య యల్లమంద నుంచి ఉండవల్లికి బయలుదేరతారని అధికారులు తెలిపారు. దేశంలోనే అత్యధిక పింఛన్ ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఇంత ఎక్కువ పింఛన్లు ఇస్తున్న రాష్ట్రాన్ని దేశంలో చూపించగలరా? కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే వారికి ఇదే నా సవాల్. పేదవారి బాధలు చూసి ఎన్టీఆర్ పింఛన్లు తీసుకొచ్చారు. తెలంగాణలో పింఛన్లకు రూ.8,179 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తున్నారు. ఏపీకి దరిదాపుల్లో కూడా ఎవరూ లేరు. సూపర్ సిక్స్ ఏమైందని అడుగుతున్నారు. ఏపీలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయింది. ఏపీ సీఎం చంద్రబాబు 12 గంటల వరకే 91 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి. నెలకు ముందు రోజే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని, మొదలు పెట్టిన రోజే మధ్యాహ్నం 12 గంటల వరకే పింఛన్ల పంపిణీ 91 శాతం పూర్తయ్యింది. జనవరి నెలకు సంబంధించి 63,77,943 మంది లబ్దిదారులకు పింఛన్ల పంపిణీ చేస్తున్నారు. సచివాలయ ఉద్యోగులు వేగంగా పింఛన్ల పంపిణీ చేస్తున్నారు. సాయంత్రానికల్లా పింఛన్ల పంపిణీ దాదాపు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

## అమల్లోకి మధ్యాహ్న భోజన పథకం

ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత పాఠశాలల్లో అమలవుతున్న పథకాన్ని, తాజాగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైతం వర్తించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం, పెద్ద పండుగ పేరుతో పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించింది. ఈ దశలో విద్యార్థుల హాజరు శాతాన్ని గమనించిన మంత్రి నారా లోకేష్ ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో చర్చించిన అనంతరం నారా లోకేష్ సంబంధిత అధికారులతో సైతం సమావేశమయ్యారు. పదవ తరగతి విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్యను కొనసాగించడం లేదన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాల స్థాయి వరకు అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్ కళాశాలలో సైతం అమలు చేయాలని మంత్రి నారా లోకేష్ నిర్ణయించారు. ఇప్పటికే ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు నిర్ణయాన్ని ప్రభుత్వం ప్రకటించడంతో, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం వరం లాంటిదని, ఇంటర్ విద్యార్థులకు కూడా ప్రభుత్వం అమలు చేయడం అభినందనీయమంటూ విద్యార్థి సంఘాలు సైతం తెలుపుతున్నాయి. అయితే నూతన సంవత్సరం కానుకగా రాష్ట్రంలోని 475 జూనియర్ కళాశాలలో జనవరి ఒకటో తేదీన ఈ పథకానికి ప్రభుత్వం స్వీకారం చుట్టనుంది. పథకం అమలు కోసం ప్రభుత్వం రూ. 115 కోట్లు మంజూరు చేయగా, రాష్ట్రవ్యాప్తంగా పథకం అమల్లోకి వస్తుందని ప్రభుత్వం ప్రకటన జారీ చేసింది.

# విద్యా విధానంలో టెక్నాలజీ ద్వార విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం

# డిజిటల్ స్టూడెంట్ సంస్థ

విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పు కావాలి... డిజిటల్ స్టూడెంట్ చైర్మన్ సోమశేఖర్ తో ముఖాముఖి..
నమస్తే నేను కడారి శ్రీనివాస్.. "జయభేరి" న్యూస్ ప్రేక్షకులందరికీ ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు.
ఎక్కడో మారుమూల గ్రామంలో జన్మించి, ఉన్నత స్థాయి చదువులు చదువుకొని దేశం గర్వించే స్థాయికి ఎదిగిన మహానుభావులను కన్న మన భారత దేశంలో అలాంటివారిని ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఏమివ్వాలి అని ఆలోచించి, ఆచరణాత్మకంగా ముందుకు సాగుతున్నారు. అలాంటి కోవలోనే సాగుతూ సమాజానికి దేశం గర్వించే స్థాయిలో సేవ చేయాలని ముఖ్యంగా ప్రధాన పాత్ర పోషించే.. విద్యను గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పిల్లలందరికీ అందివ్వాలని సంకల్పాన్ని చేబూ నారు... అలాంటి నాణ్యమైన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించే బాధ్యతను తన భుజస్కందాలపై వేసుకొని నేడు "డిజిటల్ స్టూడెంట్ "అనే ప్రైవేట్ విద్యా వ్యవస్థను ఏర్పాటు చేసుకొని, శాటిలైట్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పేద నిరుపేద విద్యార్థులకు, కార్పొరేట్ స్థాయి విద్యను అందించే ఒక గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందిస్తూ ముందుకు సాగుతున్నారు DR. సోమశేఖర్... ఈరోజు నూతన సంవత్సరం సందర్భంగా బెస్ట్ విషెస్ చెబుతూ వారిని అడిగి మరిన్ని విషయాలు తెలుసుకుందాం....




**నమస్తే సార్...**
**ఎలా ఉన్నారు..?**
**నేను బాగానే ఉన్నాను సర్...**
**మీకు నూతన సంవత్సర శుభాకాంక్షలు**

**1) ప్రశ్న: Digital student.in పెట్టడానికి ముఖ్య కారణాలేంటి!? ముందుగా మీ గురించి చెప్పండి..!?**

**జవాబు:** నేను సోమా శేఖర్ డిజిటల్ స్టూడెంట్స్ డైరెక్టర్ని. నేను M.C.A పూర్తి చేసాను. MNC కంపెనీలలో పని చేసాను. భారతదేశంలోని మా పరిశోధనల ప్రకారం కేవలం 2 కారణాల వల్ల విద్య చాలా మంది విద్యార్థులకు దూరంగా ఉంది.
1. సరైన వనరులు అందుబాటులో లేవు
2. తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితులు
ఈ పోటీ ప్రపంచంలో గ్రామీణ మరియు మధ్యతరగతి విద్యార్థులు సరైన విద్యను పొందలేకపోతున్నందున డిజిటల్ స్టూడెంట్స్.ఇన్ ప్రారంభించాలని నిర్ణయించుకున్నాను.

**2) ప్రశ్న: ప్రస్తుతం ఉన్న విద్యా విధానంలో రావలసిన మార్పులు ఏమిటి అని మీరు అనుకుంటున్నారు?**

**జవాబు:** కోవిడ్ తర్వాత విద్యా పరిశ్రమ తమ పని తీరును పూర్తిగా మార్చుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు అన్ని పాఠశాలలు, పాఠశాల, విద్యార్థుల పనితీరును మెరుగుపరచడానికి ఆఫ్లైన్, ఆన్లైన్ విద్యా ప్రక్రియను అమలు చేయాలి. కాబట్టి ఆన్లైన్ మోడల్లో మేము పాఠశాలల్లో ఇంటర్నెట్ లేకుండా Satellite సాంకేతికతను ఏర్పాటు చేస్తాము. ఉపాధ్యాయులతో నేరుగా సంభాషించడానికి ఇది రెండు మార్గాల కమ్యూనికేషన్ ప్రక్రియ.

**3) ప్రశ్న: మీ డిజిటల్ స్టూడెంట్ యొక్క ప్రత్యేకతలు ఏమిటో చెప్పండి!? ఇలాంటి టెక్నాలజీస్ వలన గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలకు జరిగే లాభం ఏంటి?**

**జవాబు:** మేము శాటిలైట్ ఆధారిత విద్య, వర్చువల్ లెర్నింగ్ సొల్యూషన్, ఇది ఉపగ్రహ ఆధారిత దూర అభ్యాస పరిష్కారం, ఇది సమయం, దూర పరిమితులను తొలగిస్తుంది. ప్రత్యేకమైన ఇంటరాక్టివ్ వాతావరణంలో నిజ సమయంలో సెంట్రల్ స్టూడియో, బహుళ రిమోట్ లొకేషన్ల మధ్య ఇంటరాక్టివ్ సమాచార మార్పిడిని సులభతరం చేస్తుంది. శాటిలైట్ ఎడ్యుకేషన్ అనేది ఎండ్ టు ఎండ్ వర్చువల్ క్లాస్రూమ్ సొల్యూషన్, ఇక్కడ సెంట్రల్ స్టూడియోలోని టీచర్ పూర్తి ఆడియో, వీడియో ఇంటరాక్టివిటీతో భౌగోళికంగా పంపిణీ చేయబడిన విద్యార్థులకు బోధించవచ్చు. ప్రత్యేకంగా గ్రామాలలో ఉన్న పాఠశాలల్లో శాటిలైట్ టెక్నాలజీ మద్దతుతో మేము వారి పాఠశాల పిల్లలకు కార్పొరేట్ విద్యను అందిస్తాము. ఈ సాంకేతికత గొప్పతనం ఏమిటంటే పాఠశాల ఆవరణలో ఇంటర్నెట్ సౌకర్యం అవసరం లేదు.

**4) ప్రశ్న: ఇలాంటి టెక్నాలజీ ఇంతకుముందు ఎక్కడైనా ఎవరైనా ఉపయోగించారా? ఉపయోగిస్తే వాటి వల్ల ఫలితాలు ఏమిటి?**





**డిజిటల్ స్టూడెంట్ టీచింగ్ వల్ల ఎదురయ్యే సాంకేతిక సమస్యలు ఏంటి?**

**జవాబు:** మహారాష్ట్ర మరియు ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలు ఇప్పటికే ఉపయోగించబడ్డాయి. అవి 2 స్టూడియోలు, 5000 కంటే ఎక్కువ తరగతి గదుల మద్దతుతో వర్చువల్ పాఠశాలలను విజయవంతంగా నడుపుతున్నాయి. మేము ku బ్యాండ్ లేదా hబ్యాండ్ శాటిలైట్ డిష్ని ఉపయోగిస్తున్నందున, మేము పరికరాలతో సమస్యలను పొందలేము, కానీ మాకు కొన్ని సార్లు సాంకేతిక సమస్యలు రావచ్చు, వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించడానికి మాకు సరైన బృందం ఉంటుంది.

**5) ప్రశ్న: విద్యార్థులకు లభించే విజ్ఞానం ఏంటి అంటే మీరేం చెబుతారు?**

**జవాబు:** విద్యార్థులు శాటిలైట్ టెక్నాలజీతో అంతర్జాతీయ స్థాయి విద్యతో ప్రయోజనం పొందుతారు. విద్యార్థులు కేంద్రీకృత స్టూడియో నుండి నిపుణులైన ఉపాధ్యాయులు. ప్రొఫెసర్ల ద్వారా క్రింది కోర్సులను పొందగలుగుతారు.
1. 2D & 3D కంటెంట్ (NCERT మార్గదర్శకాలు). 2. ఉపాధ్యాయ ఆధారిత తరగతులు (అన్ని సబ్జెక్టులకు). 3.కమ్యూనికేషన్ స్కిల్స్. 4.ఫ్రెంచ్ అంతర్జాతీయ భాష. 5.వేద గణితం. 6.IIT ఫౌండేషన్. 7.IIT - JEE, NEET. 8.అన్ని పోటీ పరీక్షలు.

**6) ప్రశ్న: సాంకేతిక పరిజ్ఞానంతో సాటిలైట్ ద్వారా అందించే టెక్నాలజీకి కావలసిన బడ్జెట్ పాఠశాలలు భరించగలవా?**

**జవాబు:** పాఠశాలల్లో శాటిలైట్ టెక్నాలజీని అమలు చేయడం అనేది పాఠశాలలకు ఒక ముఖ్యమైన ప్రశ్న. చాలా పాఠశాలలు భయాందోళనకు గురవుతాయి. ఇది చాలా ఖరీదైనదని భావిస్తారు, కాబట్టి పాఠశాలలు అమలు చేయలేకపోతున్నాయని భావిస్తాయి. కానీ మేము డిజిటల్ స్టూడెంట్స్.ఇన్ బడ్జెట్ ఆధారిత పాఠశాలలకు చాలా సౌకర్యవంతమైన ధరలో శాటిలైట్ డిజిటల్‌ఎల్‌ఎన్‌ఐ స్కూల్ మోడల్ను అందిస్తాము. బడ్జెట్ ఆధారిత పాఠశాలలు అంటే కార్పొరేట్ వ్యాపారం కాకుండా సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశ్యంతో కరస్పాండెంట్లు నడుపుతున్న పాఠశాలలు. కాబట్టి మేము ఒక విద్యార్థికి రోజుకు 8 రూపాయల కంటే తక్కువ లేదా సమానమైన ఖర్చుతో పరికరాలు, కోర్సులను అందిస్తాము

**7) ప్రశ్న: డిజిటల్ టెక్నాలజీ ద్వారా మీరు బోధించే పాఠ్యాంశాలు పిల్లలకు ఇంట్లో నేర్చుకునే సదుపాయం ఎలా అవసరం?**

**జవాబు:** విద్యార్థులు పాఠశాలలో బోధించే అదే కంటెంట్ను పాఠశాల సమయం తర్వాత మొబైల్ యాప్ లేదా పెన్డ్రైవ్ ద్వారా పొందుతారు.

**8) ప్రశ్న: సర్ మీరు ఇంతవరకు ఎన్ని పాఠశాలలకు ఈ సర్వీసులు అందిస్తున్నారు? ముందు ముందు ఇంకా ఎలాంటి సర్వీసు ఎక్కడెక్కడ ఇవ్వబోతున్నారు?**



✍ కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత
గాయకులు, సామాజిక ఉద్యమకారులు

**జవాబు:** మేము తెలంగాణలోని 15 ప్రైవేట్ పాఠశాలల్లో ఇన్స్టాల్ చేసాము, తెలంగాణ రాష్ట్రంలోని 150 పాఠశాలల్లో అదే సాంకేతికతను నెలకొల్పాలని మేము ప్లాన్ చేస్తున్నాము. మేము ఇప్పటికే ఆల్ ఇండియా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ న్యూ ఢిల్లీతో టైఅప్ చేసాము, ఈశాన్య ప్రాంతంలోని వివిధ ప్రాంతాలలో 100 శాటిలైట్ డిజిటల్ LNI పాఠశాలలను అమలు చేయడానికి ఒక అవకాశాన్ని పొందాము.

**9) ప్రశ్న: చివరగా మరి ప్రభుత్వ పాఠశాలలో ఈ టెక్నాలజీ ఉందా? లేదా?**

**జవాబు:** మహారాష్ట్ర, ఒరిస్సా ప్రభుత్వాలు పైలట్గా తమ కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ సాంకేతికతను ఉపయోగిస్తున్నాయి. వారు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ ఇదే విధమైన సాంకేతికతను నెలకొల్పడానికి ప్లాన్ చేస్తున్నారు. కానీ మేము కొన్ని పాఠశాలల సంఘాలు మరియు వ్యక్తిగత పాఠశాలలతో పాటు భారతదేశంలోని ప్రైవేట్ పాఠశాలలతో సన్నిహితంగా పని చేస్తున్నాము. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాలు అవకాశం కల్పిస్తే వాటితో కలిసి పనిచేయడానికి మేము కూడా ముందుకు రావడానికి సిద్ధంగా ఉన్నాము.

**మధ్యతరగతి తల్లితండ్రుల ఆశలకు**
**బడ్జెట్ పాఠశాల కరస్పాండెంట్లు ఆశయాలకు**
**ఉపాధ్యాయ, ఉపాధ్యాయని ఆలోచనలకు**
**భావితరం భవిష్యతు విద్యార్థుల ఆనందాలకు**
**SATELLITE DIGITALLNI SCHOOL MODEL**
**BY**
**DIGITALSTUDENTS.IN**
**Website: www.digitalstudents.in**
**Contact : 63014 28410/90303 25736**

## మరో వివాదంలో మంచు మనోజ్

చెప్పి సైలెంట్ అయ్యారు. ఇక తాజాగా మంచు విష్ణు మరో వివాదంలో చిక్కుకున్నారు. ఆయన సిబ్బంది అడవిలో సాగించిన వేట చర్చనీయాంశంగా మారింది. పూర్తి వివరాల్లోకి వెళితే..జల్ పల్లిలోని అడవిలో మంచు విష్ణు సిబ్బంది వేట కొనసాగించారు.
అడవి పందుల కోసం సాగిన వేటలో మంచు విష్ణు మేనేజర్ కిరణ్, ఎలక్ట్రీషియన్ దేవేంద్ర ప్రసాద్ ఉన్నట్టు తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన ఓ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది. ఈ వీడియోలో మేనేజర్ కిరణ్,ఎలక్ట్రీషియన్ దేవేంద్ర ప్రసాద్ చెరో వైపున ఉండి ఒక కర్ర మధ్య అడవి పందిని బంధించి తీసుకెళ్తున్నారు. ఈ వీడియో చూసిన నెటిజన్లు వీరిద్దరిపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై మంచు విష్ణుగానీ, ఆయన టీమ్ గానీ స్పందించాల్సి ఉంది.
ఈ తరహా చర్యలను తప్పుపడుతూ మంచు మనోజ్ పలుమార్లు అభ్యంతరం చెప్పినట్టు సమాచారం. అయినప్పటికీ వాళ్లు వినలేదని తెలుస్తోంది. అడవిలోకి వెళ్లి పందులను వేటాడొద్దని హెచ్చరించినప్పటికీ మేనేజర్, ఎలక్ట్రిషన్ పట్టించుకోలేదు.
జర్నలిస్ట్ పై దాడి చేసిన కేసులో మోహన్ బాబు పరారీలో ఉన్నట్టుగా వస్తున్న వార్తల నేపథ్యంలో ఆ ఫ్యామిలీకి తమ మనుషులు అడవిలో జంతువులని వేటాడి చంపిన విషయం పెద్ద తలనొప్పిగా మారే అవకాశం ఉంది. మంచు కుటుంబంలో వివాదం ఇంకా కొనసాగుతోనే ఉంది. తన అన్న మంచు విష్ణు నుంచి ప్రాణ హాని ఉన్నట్టు మనోజ్ ఇటీవలే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా మరోసారి పహాడీషరీఫ్ పోలీసులను ఆశ్రయించిన ఆయన.. ఏడు పేజీలతో కూడా ఫిర్యాదులో పలు అంశాలు ప్రస్తావించాడు.

# ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలతో ఉండాలి



✍ జయభేరి, ఘట్కేసర్ :

Dr. మీసాల మల్లేష్ ఆధ్వర్యంలో శ్రీ విద్య ఫౌండేషన్ వారి సౌజన్యం తో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు M ముత్యాలు యాదవ్. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. ముందుగా ఘట్కేసర్ పట్టణ ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ.. Dr మీసాల మల్లేష్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత ఏడాది మాదిరిగా ప్రతి ఒక్కరు తోటి వారితో అన్న తమ్ముడుగ ఉంటూ వారి కష్టం మన కష్టంల భావించి తోడుగా ఉండాలని కోరుతూ నూతన ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో Dr. శ్రీనివాస్, కౌన్సిలర్లు కడుపోల మల్లేష్, బేతల నర్సింగ్ రావు, కుతది రవీందర్, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, SC సెల్ ప్రసిడెంట్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మేకల నర్సింగ్ రావు, నాయకులు గుజ్జుకుంట్ల నర్సింగ్, ఏనుతుల నగేష్, రామాంజి, బిక్కు నాయక్, మీసాల అరుణ్, సుధాకర్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను ఆవిష్కరణ

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద

✍ జయభేరి, కుత్బుల్లాపూర్ :

జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం ఆవరణలో గాజులరామారం డివిజన్ బతుకమ్మ బండ పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద మాట్లాడుతూ....శ్రీ పంచముఖి ఆంజనేయస్వామి ఆశీస్సులతో 2025 సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలని అన్నారు. దేవాలయ అభివృద్ధిలో ఆలయ కమిటీ సభ్యులకు నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల రామారం డివిజన్ బిఆర్ఎస్ నాయకులు ఇబ్రహీం, నాగేష్, చెట్ల వెంకటేష్, పరమేష్ పంతులు, బస్వ రాజు, అంజయ్య, శరణప్ప, రాచప్ప తదితరులు పాల్గొన్నారు.

## నా వంతు సహాయ సహకారాలు తప్పక ఉంటాయి

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

✍ జయభేరి, కుత్బుల్లాపూర్ :

జీడిమెట్ల డివిజన్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం వద్ద దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ పెద్దమ్మతల్లి దేవాలయం నూతన కమిటీ సభ్యులు పెద్దమ్మ గుడి దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ఎంపీపీ చినంగి వెంకటేశం ముదిరాజ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పెద్దమ్మ తల్లి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లి దేవాలయం అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.. గత పదేళ్ల కాలంలో దేవాలయాల అభివృద్ధికి అనేక నిధులు కేటాయించడంతోపాటు కుత్బుల్లాపూర్ లోని పలు దేవాలయాలలో అర్చకులుగా విధులు నిర్వహిస్తున్న పురోహితులకు దేవాలయాల అభివృద్ధికై ధూప, దీప నైవేద్యాల కార్యక్రమం ద్వారా నెల,నెల ఆర్థిక ప్రోత్సాహం అందించడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో కూడా పెద్దమ్మ తల్లి దేవాలయ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ గుడి దేవాలయ నూతన కమిటీ సభ్యులు తలారి రాజు, సత్యనారాయణ, ఉప్పరి కృష్ణ, దొంతి మహేష్, కొరివి సత్యనారాయణ సత్యనారాయణ, సందబోయిన వెంకటేష్, పిట్ల శంకర్, కొరివి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ ఇంచార్జ్ హన్మంత రెడ్డి

✍ జయభేరి, కుత్బుల్లాపూర్ :

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొడారి వెంకటేష్ పటేల్ జన్మదిన వేడుకల్లో పాల్గొని హార్దిక శుభాకాంక్షలు తెలిపిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ సర్టిఫికెట్ ల కలకలం

✍ జయభేరి, రాజన్న సిరిసిల్లా జిల్లా:

జిల్లాలో నకిలీ సర్టిఫికెట్ల ముఠా గుట్టు రట్టు చేసిన సిరిసిల్ల పోలీసులు. మొత్తం ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. ఆ వ్యక్తుల నుండి స్టాంప్ లు, ప్రింటింగ్ మిషన్ లు నోటరీలు స్వాధీనం. చంద్రమౌళి అనే రిటైర్డ్ ఉద్యోగి సర్టిఫికెట్ లు తయారు చేసినట్లు నిర్ధారణ విషయం తెలుసుకున్న సీసీఎస్ పోలీసులు తీగ లాగారు. దింతో నకిలీ సర్టిఫికెట్ ముఠా బాగోతం బయట పడింది.

## జర్నలిస్టు తిలక్ మృతి మండల ప్రజలకు తీరని లోటు

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్



✍ జయభేరి, హన్మకొండ, డిసెంబర్ 31:

నవ తెలంగాణ శాయంపేట మండల సీనియర్ జర్నలిస్టు తిలక్ అన్న మృతి శాంపేట మండల ప్రజలకు తీరనిలోటు అని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలో వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ తిలక్ అన్నగారు గుండెపోటుతో చనిపోవడం చాలా బాధాకరమన్నారు. కొన్ని సంవత్సరాల నుండి జర్నలిస్టు వృత్తిలో పనిచేస్తూ జర్నలిస్టు అనే పదానికి గౌరవం తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి తిలక్ అన్న అని అన్నారు. శాయంపేట మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం వార్తలు రాస్తూ ప్రజాప్రతినిధుల, అధికారుల దృష్టికి చేరవేసి వారి యొక్క సమస్యలను పరిష్కరించేవారన్నారు. ఇలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఇస్మాయిల్, సిద్ధార్థ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




## సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం

✍ జయభేరి, రాజన్న సిరిసిల్ల జిల్లా:

జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 31రోజున విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు. నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా డీజే లు,అధిక శబ్దం వచ్చే బాక్స్ లు వినియోగిస్తే ఉపేక్షించేది లేదు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్. సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ జిల్లా పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతవరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 31రోజున జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని, నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలని, అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డిజేలు, అధిక శబ్దం వచ్చే బాక్స్ లు ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పాడు.

## పట్ట భద్రుల ఎన్నికల ఓటర్ల జాబితా తయారు

- 874 మంది ఉపాధ్యాయులు, 21 వేల 614 మంది పట్ట భద్రులతో తుది ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితా తయారు: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్




✍ జయభేరి, రాజన్న సిరిసిల్ల జిల్లా :

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధి 874 మంది ఉపాధ్యాయులు, 21 వేల 614 మంది పట్ట భద్రులతో తుది ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితా తయారు చేశామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ జాబితాలో వేములవాడ డివిజన్ పరిధిలో 227 మంది పురుషులు, 93 మంది మహిళా ఓటర్లు, సిరిసిల్ల డివిజన్ పరిధిలో 406 మంది పురుషులు, 148 మంది మహిళలు ఓటర్లుగా నమోదయ్యారని, మొత్తం సిరిసిల్ల జిల్లాలో 633 మంది పురుషులు, 241 మంది మహిళలు మొత్తం 874 మంది ఉపాధ్యాయులతో తుది జాబితా తయారు చేయడం జరిగిందని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ జాబితాలో వేములవాడ డివిజన్ లోని 11 పోలింగ్ కేంద్రాల పరిధిలో 5310 మంది పురుషులు, 3404 మంది మహిళా ఓటర్లు, సిరిసిల్ల డివిజన్ పరిధిలో 7980 మంది పురుషులు, 4920 మంది మహిళలు ఓటర్లుగా నమోదయ్యారని, మొత్తం సిరిసిల్ల జిల్లాలో 13290 మంది పురుషులు, 8324 మంది మహిళలు మొత్తం 21,614 మంది పట్టభద్రులతో తుది జాబితా తయారు చేయడం జరిగిందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి, రాజన్న సిరిసిల్ల చే జారీ చేయనైనది.

## ఆక్రమణకు గురైన 2 ఎకరాల భూమి ప్రభుత్వానికి అప్పగింత

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్

✍ జయభేరి, రాజన్న సిరిసిల్లా జిల్లా:



ప్రభుత్వ భూమిని తిరిగి ప్రభుత్వానికి అప్పగించిన లక్ష్మీపురం మాజీ సర్పంచ్ మిట్టపల్లి పద్మ ప్రభుత్వ భూమి అప్పగింత పై పత్రిక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ & జిల్లాలో ఆక్రమణకు గురైన రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని లక్ష్మీపురం మాజీ సర్పంచ్ మిట్టపల్లి పద్మ తిరిగి ప్రభుత్వానికే అప్పగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ప్రభుత్వ భూమి అప్పగింత పై ఎస్పీ అఖిల్ మహజాన్ తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ మాట్లాడుతూ.. తంగళ్ళపల్లి మండలం లక్ష్మీపురం గ్రామ మాజీ సర్పంచ్ మిట్టపల్లి పద్మ 2018 సంవత్సరంలో తాడూరు గ్రామ సర్వే నెంబర్ 545/1/1/3/1 లో గల 2 ఎకరాల భూమి ప్రభుత్వం తనకు కేటాయించిందని, 2 ఎకరాల భూమిని మాజీ సర్పంచ్ పద్మ ప్రభుత్వానికి తిరిగి అప్పగించడానికి నిర్ణయించారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎవరైనా భూ ఆక్రమణలకు పాల్పడి ఉంటే సదురు భూమిని ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించాలని, ఈ భూములను పేద ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తామని, పేద ప్రజలకు ఇంటి పట్టాల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు వినియోగిస్తామని కలెక్టర్ తెలిపారు. 2018 నుంచి 2023 వరకు ప్రభుత్వ భూమి ఆక్రమణలో ఉంటూ రైతు బంధు మొదలైన ప్రభుత్వ పథకాలు లబ్ది పొందినందుకు ఆ సొమ్ము రికవరి కోసం డిమాండ్ నోటీసు జారీ చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సంబంధాల అధికారి, రాజన్న సిరిసిల్ల చే జారీ చేయనైనది.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

- ఎమ్మెల్యే గళ్ళా మాధవి
- అర్హులయిన లబ్దిదారులకు పెన్షన్లు,ఇళ్ళ మంజూరుకు కృషి చేస్తానన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి

✍ జయభేరి, గుంటూరు :



గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొన్నారు. మంగళవారం 20వ డివిజన్ లోని నల్లచెరువు 19వ లైన్ నందు ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్వయంగా పాల్గొని, లబ్దిదారుల ఇంటికి నేరుగా వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ లో 1వ తేది వచ్చినది అంటే వృద్ధుల,వితంతువులు ఇతర పెన్షన్ లబ్దిదారుల ఇళ్ళలో పండగ వాతావరణం నెలకొంటుది అని, పెన్షన్ దారుల కళ్ళలో ఆనందం చూడటమే కూటమి లక్ష్యమని, గతంలో మాదిరిగా 1వ తేది ఆదివారం వస్తే ఒక రోజు ముందే పంపిణి చేశామని, అయితే ఆదివారం కాకపోయిన కొత్త సంవత్సరాన్ని ఆనందంగా జరుపుకోవాలనే లక్ష్యంతో ఒక రోజు ముందుగానే పెన్షన్ల పంపిణికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వము శ్రీకారం చుట్టిందన్నారు. పింఛను పంపిణిలో రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసిందని, పింఛను తీసుకుంటున్న భర్త చనిపోతే వెంటనే భార్యకు ఏ నెలకు ఆ నెలే పింఛను ఇచ్చే విధానాన్ని అమలులోకి తెచ్చిందన్నారు.

దీని వలన రాష్ట్రవ్యాప్తంగా 5,402 మందికి ఫించన్లు స్పౌజ్ క్యాటగిరీ క్రింద కొత్త పెన్షన్లు మంజూరు చేసిందని ఇది తమ ప్రభుత్వానికి పేదల పట్ల ఉన్న చిత్త శుద్ధికి నిదర్శనమన్నారు. గతంలో 100 శాతం వైకల్యం ఉన్నా కూడా వికలాంగులకు పెన్షన్లు మంజూరు చేయకుండా, అనర్హులకు లబ్ది చేకుర్చారని, వీటన్నిటి పరిశీలించి రాబోయే 3 నెలల్లో కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామని, అర్హులయిన లబ్దిదారులకు ఇళ్ళ మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిసిలకులు సింహాద్రి కనకాచారి, రబ్బాని, తన్నేరు కృష్ణ,కొలసాని బాలకృష్ణ, మొహమ్మద్ రఫీ, సయ్యద్ ఆదాంసా, టెంట్ హౌస్ బాబు, ఇమ్రాన్, ఇలియాజ్, కరిమూన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

✍ జయభేరి, ఉప్పల్ :



విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం రామంతపూర్ లోని స్ఫూర్తి ఉమెన్స్ డిగ్రీ కళాశాల లో ఏర్పాటు చేసిన ఫెస్ట్ కి ముఖ్య అతిథిగా హాజరై పట్టాలను అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ సురేష్, BRS పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సాయి జెన్ శేఖర్, ప్రశాంత్ గౌడ్, పవన్, సురం శంకర్, జహాగీర్ తదితరులు పాల్గొన్నారు.



## నార్లాపూర్ ముంపుకు గురికాకుండా చర్యలు చేపట్టాలి

- నార్లాపూర్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా.. ఎమ్మెల్యే

**జయభేరి, పరకాల, డిసెంబర్ 31:**

నార్లాపూర్ గ్రామం ముంపునకు గురి కాకుండా శాశ్వత ప్రతిపాదికన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం నడికూడ మండలం నార్లపూర్ గ్రామంలోని పెద్దవాగుపై బ్రిడ్జి, చెక్ డ్యామ్, మత్తడి కాల్వను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. నార్లాపూర్ గ్రామం ముంపుకి గురి కాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కల్వర్టు ఇరువైపులా, మత్తడి పక్కన ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని, గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు.

## అంగన్వాడి ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ

- కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తుంది ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి



**జయభేరి, పరకాల, డిసెంబర్ 31:**

మంగళవారం నడికూడ మండలం చర్లపల్లి లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంతకుముందు గ్రామంలో ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులతో కలిసి రాగి జావ త్రాగారు. పాఠశాలలోని వంటగది, లైబ్రరీ, తరగతి గదులు, స్కూల్ బ్యాంక్ ఆఫ్ చర్లపల్లిలను ఎమ్మెల్యే పరిశీలించారు. అంగన్వాడి కేంద్రం సమీపంలో కమ్యూనిటీ కిచెన్ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.

## 2025 డైరీ, క్యాలండర్ ఆవిష్కరణ




**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంగం 2025 డైరీ, క్యాలండర్, టేబుల్ క్యాలండర్ కార్యదర్శి అంకం చంద్రమౌళి, కోశాధికారి పంగునూరు లింగయ్య, జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి ఆవిష్కరించినారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. ఈ సంవత్సరం లైఫ్ సర్టిఫికెట్స్ ఆన్లైన్లో అగుచున్నాయి.అవసరం కలిగిన పెన్షన్ దారులు తమ ఐడెంటిటీ కార్డు, ఆధార్ కార్డు, ఆధార్ లింక్ ఫోన్ తీసుకొని మన సంఘ భవనమునకు రాగలరు. ఫిబ్రవరి 28 లోపు చేసుకోగలరు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్, అప్పం వీరయ్య, లక్ష్మయ్య, ప్రభాకర్, అస్సం పాండు, వనం బుచ్చయ్య తదితరులు పాలుగోన్నారు.

## ప్రజల తరపున నిరంతరం పోరాటాలు

- విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర కోఆర్డినేటర్ లావుడియ భాష ఆధ్వర్యంలో సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చందు నాయక్ కి ఘన సన్మానం



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ నియోజకవర్గం సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా చందు నాయక్ నియామకమైనందుకు విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర కోఆర్డినేటర్ లావుడియా భాష, సభ్యులు శిక్షణ పొందుతున్న మహిళలు చందు నాయక్ గారికి ఘన సన్మానం చేసినారు అనంతరం వారు మాట్లాడుతూ.. నాపై బాధ్యత ఉంచి రాష్ట్ర అధ్యక్ష పదవి రావడం చాలా సంతోషంగా ఉంది అని అదే విధంగా రాబోయే రోజులో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజల తరపునుంచి నియోజకవర్గ ప్రజల తరపున నిరంతరం పోరాటాలు చేస్తానని ఆయన తెలియజేస్తూ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పండ్ల గోపి మాదిగ ఎర్ర వెంకటేష్ వర్త్య గోపి మీసేవ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ఇక దూరమేనా..

**జయభేరి, హైద్రాబాద్, డిసెంబర్ 31:**

దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలియజేసే అంశానికి పరిమితమై ఒక రోజు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలను నిర్వహించినా కేసీఆర్ గైర్హాజరు కావడం రాజకీయ చర్చకు దారి తీసింది. విమర్శలు, ప్రతివిమర్శలకు తావు లేని తీరులో జరిగిన ఈ సమావేశాలకు ఆయన డుమ్మా కొట్టడం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలలోనే హాట్ టాపిక్ అయింది. మన్మోహన్ సింగ్ కేబినెట్‌లో కేంద్ర మంత్రిగా పనిచేయడంతో పాటు ఆయన హయాంలోనే తెలంగాణ ఏర్పడినా ఇప్పుడు సంతాప తీర్మానంపై జరిగే చర్చలో ఆయన పాలుపంచుకోకపోవడంతో కేసీఆర్ చిత్తశుద్ధి ఇదేనా అనే ప్రశ్నలూ ఉత్పన్నమయ్యాయి.అయితే, కేసీఆర్‌కు ఈ సభ ఏం గౌరవం ఇచ్చిందా అంటూ ఎమ్మెల్యే హరీశ్ రావు కామెంట్ చేయడం వెనుక 'కేసీఆర్ ఇక సభకు ఎప్పటికీ రారు' అనే సంకేతాన్ని ఇచ్చారనే మాటలు వినిపిస్తున్నాయి. మన్మోహన్ సింగ్ మరణ వార్త తెలిసిన వెంటనే సంతాప సందేశంలో ఆయన కృషిని కొనియాడిన కేసీఆర్, జరిగిన అంత్యక్రియలకు హాజరు కాకుండా కేటీఆర్‌ను పంపడం, కనీసం అసెంబ్లీలో జరిగే చర్చకైనా ఆయన హాజరు కాకపోవడం, ఈ సభ ఏం గౌరవం ఇచ్చిందంటూ హరీశ్ రావు కామెంట్ చేయడం, వీటన్నింటితో కేసీఆర్ ఈ సభకు హాజరయ్యే ఉద్దేశం లేదనే అంశాన్ని పరోక్షంగా చెప్పినట్లయిందనే మాటలు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నుంచే వినిపిస్తున్నాయి. సభకు హాజరై ఉండి ఉంటే బాగుండేదని, అలా హాజరు కాకపోవడం ద్వారా విమర్శలకు తావు ఇచ్చినట్లయిందని, రాజకీయంగా బీఆర్ఎస్‌కు నష్టం జరుగుతుందని ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేల మధ్యే జరుగుతున్నాయి.మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానంపై చర్చలో భాగంగా కేసీఆర్ గురించి హరీశ్ రావు మాట్లాడుతూ ఉన్న సందర్భంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జోక్యం



చేసుకుని నిర్దిష్ట అంశానికే పరిమితం కావాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. దీంతో స్పీకర్ వివరణ ఇస్తూ సంతాప తీర్మానంపై జరిగే చర్చలో పాల్గొనాల్సిందిగా స్వయంగా తానే కేసీఆర్‌కు ఫోన్ చేసి రిక్వెస్ట్ చేశానని అని సభకు తెలియజేశారు హరీశ్ రావు స్పందించి "ఆ విషయంలో మేం కూడా చాలా మాట్లాడాల్సి వస్తుంది.. ఈ సభ కేసీఆర్‌కు ఏం గౌరవం ఇచ్చింది? సభలో కేసీఆర్ మాట్లాడాలనే అనుకుంటున్నారు కానీ ఈ సభ ఒక సభ లాగా నడుస్తలేదు. పీఏసీ (పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ) చైర్మన్ నియామకం విషయంలో ఇష్టమొచ్చినట్లు నిర్ణయం తీసుకున్నారు. కేసీఆర్‌కు గౌరవం ఇచ్చి ఆయనను అడిగి నిర్ణయం తీసుకున్నారా? పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న విషయంలో కేసీఆర్‌ను అడిగి నిర్ణయం తీసుకున్నారా?" అంటూ కామెంట్ చేశారు.మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలియజేసే తీర్మానంపై చర్చ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాట్లాడిన మాటల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కేసీఆర్ పాత్ర గురించి ఎక్కువగా ప్రస్తావించడాన్ని ఇతర పార్టీల సభ్యులూ గమనించారు. రాష్ట్ర ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ నాన్చివేత ధోరణి అవలంబించిందని, ఆలస్యం అవుతుండడంతో కేసీఆర్ ఒత్తిడి చేశారని, రాజీనామాలు కూడా చేయాల్సి వచ్చిందని, లాంటి మాటలతో బీఆర్ఎస్ ఈ సమావేశాలను రాజకీయంగా వాడుకునే ప్రయత్నం చేసిందనే అభిప్రాయమూ కొద్దిమంది ఎమ్మెల్యేలలో వ్యక్తమైంది. మన్మోహన్ సింగ్ కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన కేసీఆర్ ఢిల్లీలో జరిగిన అంత్యక్రియలకు వెళ్ళకపోగా కనీసం అసెంబ్లీలోనైనా చర్చలో పాల్గొనకపోవడం వివాదాస్పదమైంది.

మన్మోహన్ సింగ్‌తో కేసీఆర్‌కు ఉన్న అనుబంధం, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన యూపీఏ పట్ల ఆయనకు ఉన్న కృతజ్ఞత. చిత్తశుద్ధి ఇదేనా అనే మాటలూ గులాబీ ఎమ్మెల్యేల నుంచి వ్యక్తమయ్యాయి. ఇప్పుడు సభకు గైర్హాజరు కావడం బాధ్యతా రాహిత్యమే కాక నిర్లక్ష్యం కూడా అనే గుసగుసలూ ఆ పార్టీ నేతల నుంచే వినిపించాయి. విమర్శలు, ప్రతివిమర్శలు, వేలెత్తి చూపడం లాంటివి సంతాప తీర్మానాలపై జరిగే చర్చ సందర్భంగా ఉండవని తెలిసినా ఎందుకు రాలేదనేది కీలకంగా మారింది.ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన కామెంట్లలోని 'గౌరవం' అనే పదానికి అర్థమేంటి అనే చర్చ మొదలైంది. గౌరవం లేనందుకే సభకు రాలేదు అని సమర్థించుకోవడంతో ఇకపైన ఎప్పటికీ సభకు కేసీఆర్ హాజరయ్యే ఉద్దేశం లేదా? ఈ విషయాన్ని హరీశ్ రావు తన కామెంట్ల ద్వారా చెప్పకనే చెప్పారా? హఠాత్తుగా ఈ టాపిక్‌ను ఎందుకు ప్రస్తావించాల్సి వచ్చింది? సంతాపం తెలియజేయడానికి గౌరవానికి ఉన్న సంబంధమేంటి? తెలంగాణ వచ్చిన మన్మోహన్ సింగ్ హయాంలోనే అని చెప్తూనే సంతాప తీర్మానంపై చర్చలో ఎందుకు పాల్గొనలేదు? సీనియర్ సభ్యుడు, మాజీ సీఎం మాత్రమే కాకుండా ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగానూ ఉండి గైర్హాజరు కావడంలోని ఆంతర్యమేంటి?.. ఇలాంటివన్నీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే చర్చించుకుంటున్నారు.హాజరవుతానంటూ కొద్దిమంది సీనియర్ ఎమ్మెల్యేలకు పరోక్షంగా కేసీఆర్ సంకేతం ఇవ్వడంతో కచ్చితంగా వస్తారనే అభిప్రాయంతో ఉన్నారు. హాజరుకాకపోతే పార్టీకి నష్టం కలుగుతుందని, విమర్శలకు ఆస్కారం ఇచ్చినట్లవుతుందని, రాకపోవడం తప్పవుతుందని లాంటి మాటలూ వినిపించాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మధ్య జరిగిన అంతర్గత చర్చలు వారికి కేసీఆర్ వ్యవహారశైలిపై ఉన్న అసంతృప్తికి నిదర్శనంగా మారాయి.

## భవన నిర్మాణ కార్మికులకు ఉచితంగా వాహనాలు ఇవ్వాలి

- రుణ సదుపాయం కల్పించాలి
- మామిడాలలో సిఐటియు జెండా ఆవిష్కరణ
- సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య

**జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 31 :**

నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ వాహనాలు ఇవ్వాలని రుణ సదుపాయం కల్పించాలని, సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య అన్నారు మంగళవారం రోజున భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు జెండాను మామిడాల గ్రామంలో ఎగరవేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు దేశవ్యాప్తంగా పోరాటం చేసిన ఫలితంగా 1995లో భవన నిర్మాణ కార్మికులకు సమగ్ర చట్టం వచ్చిందని దాని ద్వారా సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని అన్నారు.

ఈ చట్టం ద్వారా ప్రభుత్వ రంగానికి భారం పడకుండా నిర్మాణరంగం సిస్ రూపంలో వసూలు చేసిన డబ్బులను నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఖర్చు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 3500 కోట్ల రూపాయల డబ్బులు ఉన్నాయని అన్నారు గతంలో ఆర్టీసీ మరియు రంగాలకు వినియోగించడం జరిగిందని, అలాకాకుండా భవన నిర్మాణ కార్మికులకు మరిన్ని సంక్షేమ పథకాలు పెంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుడికి పదివేల రూపాయలు పింఛన్ ఇవ్వాలని కార్మిక శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరి ని ఇన్సూరెన్స్ కట్టించాలని అవగాహన కల్పించాలని అన్నారు. ఇప్పటివరకు నమోదు చేసుకున్న వారికి సంక్షేమ పథకాలు



బకాయి పడినవి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వివిధ అవసరాల పేరుతో కార్మికులను వేధింపులకు గురి చేయవద్దని కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని అన్నారు. కార్మికులందరికీ స్థానికంగా ఉపాధి కల్పించాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో స్థానిక మేస్త్రీలు మరియు కూలీలకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి, చైర్మన్ పోచయ్య, సిఐటియు నాయకులు వెంకట చారి దశరథ్ నగేష్ మల్లేష్ భవన నిర్మాణ కార్మికులు గణేష్ రమేష్, రఘుపతి బిక్షపతి కృష్ణ తిరుపతి నాగులు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## మడికొండ బ్రదర్స్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

**జయభేరి, పరకాల, డిసెంబర్ 31:**

పరకాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పరకాల మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డు సి ఎస్ ఐ ఏరియాలో మంగళవారం ఉదయం 10:00 గంటలకు పరకాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మడికొండ బ్రదర్స్ నేతృత్వంలో ప్రత్యేకంగా రూపొంది దించబడిన 2025నూతన సంవత్సరం క్యాలెండరును ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పరకాల పట్టణ, మండలం, నియోజకవర్గం వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ప్రజానీకానికి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపినారు. ప్రతిఒక్కరూ సుఖ: సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నట్టు తెలిపినారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ ఎంపీపీ ఒంటెరు రామూర్తి, స్థానిక కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, ఎన్ ఎస్ యూ ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి, డాక్టర్. అంబేద్కర్ అవార్డు గ్రహీత 2018, డాక్టర్. మడికొండ శ్రీను,



పరకాల కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం శివ, బొచ్చు భాస్కర్, బొచ్చు రవి, బొచ్చు జితేందర్, కందుకూరి విద్యాసాగర్, మంద సురేష్, దుప్పటి బాబురావు, ఒంటెరు వరుణ్, బొచ్చు సంపత్, మద్దెల భద్రయ్య, ఒంటెరు సాగర్, మడికొండ ప్రవీణ్, మడికొండ నవీన్, మంద ఆనంద్, మరుపట్ల మహేష్, ఒంటెరు మొగిలి, ఎం ఎస్ రవి, బ్యాంకు సుధాకర్, బొచ్చు విష్ణు, బొచ్చు కిషన్, మడికొండ రాజు, బొచ్చు నాగరాజు, చేరిపెల్లి సతీష్, ఒంటెరు కిషోర్, నాగెల్లి ముత్తయ్య, సంగి పున్నం, ఒంటెరు సమ్మయ్య, మహిళలు నాగెల్లి సరోజన, మడికొండ ఓదెమ్మ, ఒంటెరు రజిత, ఒంటెరు మరియమ్మ, చుక్క భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

- నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలి
- రాజకీయాల్లో ఓపిక చాలా అవసరం
- పరిస్థితులు ఎప్పుడూ ఓకేలాగా ఉండవు, వాటికనుగుణంగా నడుచుకోవాలి
- నూతన ఏడాది ప్రజలకు సరికొత్త ఉత్సాహాన్నివ్వాలి
- బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్

**జయభేరి, దేవరకొండ :**

ప్రజలందరికీ బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ నూతన సంవత్సరం2025 శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఆశలు, ఆశయాలతో ప్రతీ ఒక్కరూ కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టాలని ఆయన ఆకాంక్షించారు. నిర్దిష్ట లక్ష్యాలను రూపొందించుకుని యువత తమ ఆశయ సాధనకై ముందుకు సాగాలని కోరారు. జీవితం పట్ల సరైన దృక్పథం, సంకల్ప బలం ఉంటేనే లక్ష్య సాధనలో సఫలీకృతులవుతారని ఉద్ఘాటించారు. ఎన్నో అవాంతరాలు, సమస్యలు, వివక్షను ఎదుర్కొంటూ నేడు భారత దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్ర ప్రగతి ప్రస్థానం అందరికీ ఆదర్శనీయమని స్పష్టం చేశారు. అనతికాలంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దేశానికి రోల్ మోడల్ గా మారిందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ పార్టీ దినదినాన మరింత బలోపేతం అవుతోందని, బీఆర్ఎస్ పార్టీ వెన్నంటే ఉన్న కార్యకర్తలంతా కొత్త ఏడాదిలో కూడా పార్టీ ప్రతిష్ట కోసం రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు.2025 కొత్త సంవత్సర వేళ ప్రతి కుటుంబంలో ఆనందం, సంతోషం వెల్లి విరియాలని.. రాష్ట్ర ప్రజలు, రైతులు పాడిపంటలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అన్నారు.అలాగే గౌరవ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని, కోరుకుంటున్నానని తెలిపారు.ఈ నూతన సంవత్సరంలో మీ అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నిండాలని,నూతన ఉత్సాహంతో సరికొత్త ప్రణాళికలతో మీరు మరింత ముందుకు వెళ్లి విజయం సాధించాలని..మీరు అనుకున్న పనులు సంకల్ప శక్తితో సాధించి, ముందుకు వెళతారని ఆశిస్తున్నానని అన్నారు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలంటే గత చేదు అనుభవాలను ఎప్పటికీ గుర్తు చేసుకోకూడదని, కేవలం భవిష్యత్తు ప్రణాళిక పై దృష్టిసారిస్తే అందరూ తప్పకుండా విజయం సాధిస్తారని అన్నారు. పరిస్థితులు ఎప్పుడూ ఓకేలాగా ఉండవు,వాటిని గమనించాలి దానిని బట్టి నడుచుకోవాలి.రాబోయే రోజుల్లో ప్రస్తుతం యువకులుగా ఉండి, పార్టీలో పనిచేస్తున్న వారికి ఉజ్వలమైన రాజకీయ భవిషత్తు ఉంటుందని, తొందరపడి నిర్ణయాలు తీసుకోవద్దని, దానివల్ల నష్టం తప్ప,లాభం ఉండదని తెలిపారు.రాజకీయాల్లో ఓపిక అవసరమని, అవకాశాలు వచ్చే వరకు, ఉండి,ఆ సమయం వచ్చినప్పుడు అంది పుచ్చుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రజలు, దేవరకొండ నియోజకవర్గ ప్రజలు అందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.




# ఈ ఏడాది ఇదే బెస్ట్ మూవీ..

## అమరన్‌పై జాన్వీ కపూర్ రివ్యూ

తమిళ అగ్ర కథానాయకుడు శివ కార్తికేయన్, నటి సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ అమరన్. ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ కథ ఆధారంగా వచ్చిన ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకత్వం వహించారు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. శివ కార్తికేయన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలవడమే కాకుండా రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది.

తాజాగా ఈ చిత్రానికి బాలీవుడ్ స్టార్ నటి జాన్వీకపూర్ రివ్యూ ఇచ్చారు. ఈ ఏడాది 'అమరన్' బెస్ట్ మూవీ అని పేర్కొన్నారు. ఈ మేరకు ఇన్‌స్టా వేదికగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 'అమరన్' చిత్రాన్ని చూడటం కాస్త ఆలస్యమైనట్లు చెప్పుకొచ్చారు. ఈ చిత్రంలోని ప్రతీ సన్నివేశం తన హృదయాన్ని కదిలించిందని.. ఒక మంచి సినిమాతో ఈ ఏడాదిని ముగించినట్లు జాన్వీ తన స్టోరీస్‌లో రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.






# అందంలో అప్సరస..

కృష్ణగాడి వీర ప్రేమ గాద సినిమా తర్వాత తెలుగులో వరుసగా జవాన్, పంతం, కవచం, సినిమాలు చేసింది ఈ సినిమాలన్నీ డిజాస్టర్స్ గా నిలిచాయి. అదే సమయంలో అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన ఎఫ్2 సినిమాతో సాలిడ్ సక్సెస్ అందుకుంది. ఈ సినిమాలో హానిగా కనిపించి మెప్పించింది. మెహరీన్ కౌర్.. నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన కృష్ణగాడి వీర ప్రేమ గాద సినిమాతో టాలీవుడ్ లోకి అడుగు పెట్టింది ఈ చిన్నది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. తొలి సినిమాలోనే బబ్లీ లుక్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ వయ్యారి భామ. ఆ తర్వాత ఫిల్లౌరి అనే హిందీ సినిమాతో బాలీవుడ్లోకి కూడా అడుగుపెట్టింది. ఇక తిరిగి తెలుగులో తెలుగులో మహానుభావుడు, రాజా ది గ్రేట్ లాంటి సూపర్ హిట్ సినిమాలనుఈ అందుకుంది. ఆతర్వాత తమిళ్ లోనూ అదృష్టం పరీక్షించుకుంది ఈ చిన్నది .కానీ అక్కడ సక్సెస్ కాలేకపోయింది. ఆ తర్వాత తెలుగులో వరుసగా జవాన్, పంతం, కవచం, సినిమాలు చేసింది ఈ సినిమాలన్నీ డిజాస్టర్స్ గా నిలిచాయి. అదే సమయంలో అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన ఎఫ్2 సినిమాతో సాలిడ్ సక్సెస్ అందుకుంది. ఈ సినిమాలో హానిగా కనిపించి మెప్పించింది. ఆ తర్వాత వరుసగా ఈ చిన్నది చేసిన సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టాయి. చివరిగా ఎఫ్3 సినిమాతో సక్సెస్ అందుకుంది. ఇదిలా ఉంటే అప్పట్లో పద్దతిగా కనిపించిన ఈ అమ్మడు ఇప్పుడు హాట్ లుక్ లోకి మారిపోయింది. అవకాశాలు తగ్గుతున్నాయి భావిస్తుందో ఏమో కానీ గ్లామర్ షోతో రెచ్చిపోతుంది ఈ ముద్దుగుమ్మ. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ కుర్రాళ్లను కట్టి పడేస్తుంది. సన్నజాజిగా మారి మతిపోగొడుతోంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన హాట్ ఫోటోలు కుర్రాళ్లకు నిద్ర పట్టకుండా చేస్తున్నాయి.

### 2024 ఐఎండీబీ మోస్ట్ పాపులర్ సినిమాగా

# ప్రభాస్ 'కల్కి'.. ఫుల్ లిస్ట్ ఇదే.!

ప్రముఖ ఎంటర్‌టైన్మెంట్ పోర్టల్ ఇంటర్నెట్ మూవీ డేటా బేస్ ప్రతి సంవత్సరం దేశంలోని సినిమాల క్రేజ్ గురించి సర్వే నిర్వహించి.. మోస్ట్ పాపులర్ విభాగంలో టాప్ పొజిషన్‌లో ఉన్న సినిమాల జాబితాలను విడుదల చేస్తుందన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ఏడాది మోస్ట్ పాపులర్‌గా నిలిచిన సినిమాల జాబితాను ఐఎండీబీ విడుదల చేసింది. ఈ జాబితాలో ప్రభాస్ నటించిన కల్కి 2898 ఏడీ చిత్రం అగ్ర స్థానంలో ఉండగా.. బాలీవుడ్ బ్లాక్ బస్టర్ అందుకున్న 'స్త్రీ 2' రెండో స్థానంలో నిలిచింది. ఇక టాప్ టెన్‌లో ఉన్న సినిమాలు ఒకసారి చూసుకుంటే.! ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ 'కల్కి 2898 ఏడీ'. ది గ్రేట్ లెజెండ్స్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, హీరోయిన్ దీపిక పదుకొనే వంటి గొప్ప యాక్టర్స్ నటించిన ఈ చిత్రం జూన్ 27 న ప్రపంచవ్యాప్తంగా విడుదలై బ్లాక్ బస్టర్ అందుకొవడమే కాకుండా.. రూ.1300 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం 2024 ఐఎండీబీ మోస్ట్ పాపులర్ సినిమా విభాగంలో టాప్ పొజిషన్‌లో నిలిచింది.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com